# GENIUS HIGH SCHOOL
# FORMATIVE ASSESEMENT -I [2021-2022]

SUB: TELUGU

CLASS : X TOTAL MARKS : 40

---

**విభాగం - ఎ Section -A**

1. **ఈ క్రింది గద్యంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.** 5 x 1 = 5

అనాదిగా తెలంగాణలో సాహిత్య అధ్యయన, అధ్యాపన కార్యకలాపాలకు సరైన పరిస్థితులు లేవు. అయినా ఎంతో మంది కవులు పుట్టి అమూల్య సాహిత్య సేవ చేశారు. నిజాం పరిపాలనతో పాటుగా ఈ ప్రాంతంలో పత్రికలు ఎక్కువగా లేకపోవడం వల్ల అటువంటి కవులు, మహనీయులకు గుర్తింపు లభించలేదు. ఇలా ప్రచారానికి నోచుకోని శతావధాని శిరిశినహళ్ కృష్ణమాచార్యులు. వీరు ఆగస్టు పదమూడు 1905 సం!! లో జన్మించారు. వీరి స్వస్థలం నిజామాబాద్ జిల్లా మొర్తాడు. తల్లిదండ్రులు రంగనాయకమ్మ, వెంకటాచార్యులు. గురువంశమహాకావ్యం, సుప్రభాతాని, తత్త్వార్థ ప్రకాశిక, వేదాంత దీపం తదితరాలు కృష్ణమాచార్యులు సంస్కృత రచనలు. కళాశాలాభ్యుదయం, మనస్సందేశకావ్యం ఆంధ్రమహానాటకం, రామానుజ చరిత్ర, రత్నమాల, చిత్రప్రబంధం మొదలైనవి తెలుగు సృజనలు, విశిష్టాద్వైత మతసంగ్రహం, స్వీయ కవితాజీవనం ఆయన వచన రచనలు. కృష్ణమాచార్యులు కోరుట్లలో మొదటి శతావధానం చేశారు. ఈ కోరుట్ల శాతావధానంలోనే ఆయనకు కులకుంట్లశాస్త్రి చేతులమీదుగా నిజాం రాష్ట్ర ఆద్య శతావధాని అనే బిరుదు ప్రధానం చేశారు. జీయర్ స్వామి నుంచి ఉభయ వేదాంతాచార్య, అభినవ కాళిదాసు బిరుదులు స్వీకరించారు. అయన సాహితీకృషి భావితరాలకు తెలిసేలా చేయడమే ఈనాటి మన కర్తవ్యం.

**ప్రశ్నలు**

i. ఇరవయ్యో శతాబ్ద ప్రారంభంలో తెలంగాణలో కవులకు ఎందుకు గుర్తింపు లభించలేదు?
   అ) పత్రికలవలన ఇ) బ్రిటీష్ పరిపాలన వలన
   ఆ) పత్రికలు లేకపోవడం వలన ఈ) ప్రజలు ఆదరించకపోవడం వలన

ii. నిజాం రాష్ట్ర తొలి శతావధాని ఎవరు ?
   అ) శిరిశినహళ్ వేంకటాచార్యులు ఇ) జీయరు స్వామి
   ఆ) శిరిశినహళ్ కృష్ణమాచార్యులు ఈ) కులకుంట్లశాస్త్రి

iii. కృష్ణమాచార్యులు గారి సంస్కృత సృజనలేవి ?
   అ) గురువంశమహాకావ్యం ఇ) స్వీయకవితా జీవనం
   ఆ) రామానుజ చరిత్ర ఈ) ఆంధ్రమహానాటకం

iv. కృష్ణమాచార్యులు గారి తెలుగు రచనలేవి ?
   అ) వేదాంతదీపం ఇ) ధర్మపురి ప్రభాతాని
   ఆ) తత్త్వార్థ ప్రకాశిక ఈ) మనస్సందేశ కావ్యం.

v. జీయరు స్వామి వారికిచ్చిన బిరుదు ?
   అ) ఉభయ భాషాప్రవీణ ఇ) అభినవ కాళిదాసు
   ఆ) చిత్రప్రబంధ ఈ) ఆద్యశతావధాని.

2. **ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.** 5 x 1 = 5

i. ఉత్పలమాల గణాలు ఏవి ?
   అ) న, జ, భ, జ, జ, జ, ర ఇ) స, భ, ర, న, మ, య, వ
   ఆ) మ, స, జ, స, త, త, గ ఈ) భ, ర, న, భ, భ, ర, వ

ii. సుతరామా పదానికి గణాలు గుర్తించండి.
   అ) IIUU ఇ) UUII
   ఆ) IUUI ఈ) UUUU

iii. నగణం యొక్క గణాలను గుర్తించండి.
   అ) UUU ఇ) IUI
   ఆ) III ఈ) UII

iv. ద్విత్వాక్షరానికి ముందున్న అక్షరం ఏమౌతుంది?
   అ) U (గురువు) ఇ) I U
   ఆ) I (లఘువు) ఈ) ఏదీకాదు.

v. మత్తేభం పద్యపాదానికి యతి స్థానం ఎంత?
అ) 13 ఇ) 10
ఆ) 14 ఈ) 11.

3. **ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.** 5 x 1 = 5

i. ఆ, ఈ, ఏ అను సర్వనామాలను ఏమంటారు?
అ) కడాదులు ఇ) త్రికములు
ఆ) పేదాదులు ఈ) ఏమ్యాదులు

ii. అచ్చోట అనే పదాన్ని విడదీస్తే ............
అ) ఆ + చోట ఇ) అ + చ్చోట
ఆ) అ + చోట ఈ) ఆ + చూట

iii. ఈ క్రింది పదాలలో పడ్వాదులను గుర్తించండి.
అ) ఏమి, ఏది ఇ) పేద, బీద
ఆ) పడు, పట్టు, పడియే ఈ) పిడుగు, పగలు, బయలు

iv. ద్విత్వం అనగా ............
అ) ఒకహల్లు క్రింద అదే హల్లు ఒత్తుగా రావటం ఇ) ఒకహల్లు క్రింద రెండు హల్లులు ఒత్తుగా రావటం
ఆ) ఒకహల్లు క్రింద వేరే హల్లు ఒత్తుగా రావటం ఈ) ఏదీకాదు.

v. భయంపడు ఏ సంధి?
అ) పడ్వాది సంధి ఇ) రుగాగమ సంధి
ఆ) త్రికసంధి ఈ) ఆమ్రేడిత సంధి .

4. **దిగువ ఇచ్చిన పదాలకు పర్యాయపదాలను గుర్తించండి.** 3 x 1 = 3

i. జలము
అ) వంశం, జాతి ఇ) కీర్తి, పేరు
ఆ) నీరు, ఉదకము, సలిలము, ఈ) రైతు, విధాత

ii. జాబులు
అ) తనయ, పుత్రిక ఇ) ఉత్తరాలు, లేఖలు
ఆ) పొగడ్త, స్తోత్రం ఈ) అందం, సౌందర్యం

iii. గృహము
అ) ఇల్లు, సదనం ఇ) వారి, సమజ్ఞ
ఆ) కృషీవలుడు ఈ) ఏదీకాదు

5. **ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.** 2 x 1 = 2

i. దానశీలము పాఠ్యభాగము ఏ ప్రక్రియ కు చెందినది?
అ) గేయ ప్రక్రియ ఇ) వ్యాస ప్రక్రియ
ఆ) పురాణ ప్రక్రియ, ఈ) జీవిత చరిత్ర ప్రక్రియ

ii. ఎవరి భాష వాళ్ళకు వినసొంపు పాఠ్య రచయిత ఎవరు?
అ) శ్రీనాథుడు ఇ) సి.నారాయణ రెడ్డి
ఆ) దాశరథి ఈ) డా!! సామల సదాశివ

## విభాగం - బి Section -B

**6.** **ఈ క్రింద సూచించిన పేరు చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి.** **5**

తమ ఊరిలో దోమలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయని తెలుపుతూ శివకుమార్, సిద్ధిపేట జిల్లా నుండి మున్సిపల్ కమీషనర్ గారికి లేఖ వ్రాయండి.

**7.** **ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **5**

కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండమున్
గలఁడే మాన్ప నొకండు ? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

**8.** **ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి అరవై పదాలలో సమాధానాలు రాయండి.** **3 x 2 = 6**

1. 'ఈ కుబ్జుండు అలఁతింబోడు' అని శుక్రాచార్యుడు చెప్పడంలో అతని ఉద్దేశ్యం ఏమై ఉంటుంది? దానితో మీరు ఏకీభవిస్తారా ?
2. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని రచయిత గురుస్థానీయులుగా ఎందుకు భావించారో వివరించండి.
3. ఆడినమాట తప్పకూడదు ఎందుకు?
4. 'సిరి మూట గట్టుకొని పోవంజాలరే' ? అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యమేమై ఉంటుంది?
5. మనుమరాలి మాటవిని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు?

**9.** **ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి నూరు పదాలలో సమాధానాలు రాయండి.** **4**

1. ఎవరిభాష వాళ్ళకు వినసొంపు పాఠం ద్వారా సామల సదాశివ గురించి మీకు ఏమి అర్థమైందో రాయండి.
2. నేటి సమాజంలో దాతృత్వం కల వ్యక్తుల ఆవశ్యకతను తెలుపండి.